12-09-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - బ్రాహ్మణులు పిలక మరియు శూద్రులు పాదాలు, ఎప్పుడైతే శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అవుతారో అప్పుడే దేవతలుగా అవ్వగలుగుతారు"

ప్రశ్న:- మనుష్యులు మీ యొక్క ఏ శుభ భావనను కూడా విరోధిస్తారు?

జవాబు:- మీకు ఏ శుభ భావన ఉందంటే - ఈ పాత ప్రపంచము అంతమై కొత్త ప్రపంచము స్థాపన అవ్వాలి అని, అందుకే మీరు, ఈ పాత ప్రపంచము ఇప్పుడిక వినాశనమవ్వనున్నది అని అంటారు. దీనిని కూడా మనుష్యులు విరోధిస్తారు.

ప్రశ్న:- ఈ ఇంద్రప్రస్థ సభ యొక్క ముఖ్యమైన నియమము ఏమిటి?

జవాబు:- ఏ పతితులనూ, శూద్రులనూ ఈ ఇంద్రప్రస్థ సభలోకి తీసుకురాకూడదు. ఒకవేళ ఎవరైనా తీసుకువచ్చినట్లయితే వారికి కూడా పాపం అంటుకుంటుంది.

ఓం శాంతి. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మేము మా కొరకు మా దైవీ రాజ్యాన్ని మళ్ళీ స్థాపన చేస్తున్నాము అని ఆత్మిక పిల్లలకు తెలుసు, ఎందుకంటే మీరు బ్రహ్మాకుమార-కుమారీలు, ఇది మీకే తెలుసు. కానీ మాయ మిమ్మల్ని కూడా మరిపింపజేస్తుంది. మీరు దేవతలుగా అవ్వాలనుకుంటారు, మాయ మిమ్మల్ని బ్రాహ్మణుల నుండి శూద్రులుగా చేసేస్తుంది. శివబాబాను స్మృతి చేయకపోవడంతో బ్రాహ్మణులు శూద్రులుగా అయిపోతారు. పిల్లలకు - మేము మా రాజ్యాన్ని స్థాపన చేసుకుంటున్నాము అని తెలుసు. ఎప్పుడైతే రాజ్య స్థాపన జరిగిపోతుందో అప్పుడిక ఈ పాత సృష్టి ఉండదు. అందరినీ ఈ విశ్వము నుండి శాంతిధామములోకి పంపించివేస్తారు. ఇది మీ భావన. కానీ మీరు ఈ ప్రపంచం అంతమైపోనున్నది అని అంటే, మరి తప్పకుండా మనుష్యులు విరోధిస్తారు కదా. బ్రహ్మాకుమారీలు ఏమిటి ఇలా అంటున్నారు, ఎప్పుడూ వినాశనము, వినాశనము అని అంటూనే ఉంటారు అని అంటారు. ఈ వినాశనములోనే విశేషముగా భారత్ యొక్క మరియు మామూలుగా మొత్తం ప్రపంచమంతటి యొక్క మంచి ఉంది అని మీకు తెలుసు. ఈ విషయం ప్రపంచంలోని వారికి తెలియదు. వినాశనమైతే అందరూ ముక్తిధామములోకి వెళ్ళిపోతారు. ఇప్పుడు మీరు ఈశ్వరీయ సాంప్రదాయం వారిగా అయ్యారు. ఇంతకుముందు ఆసురీ సాంప్రదాయం వారిగా ఉండేవారు. మీకు ఈశ్వరుడే స్వయంగా చెప్తున్నారు - నన్నొక్కరినే స్మృతి చేయండి. స్మృతిలో ఎవరూ సదా ఉండలేరు అనైతే తండ్రికి తెలుసు. సదా స్మృతి ఉన్నట్లయితే వికర్మలు వినాశనమైపోతాయి, అప్పుడిక కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. ఇప్పుడైతే అందరూ పురుషార్థులుగా ఉన్నారు. ఎవరైతే బ్రాహ్మణులుగా అవుతారో, వారే దేవతలుగా అవుతారు. బ్రాహ్మణుల తర్వాత దేవతలు ఉంటారు. బ్రాహ్మణులు పిలక వంటివారని తండ్రి అర్థం చేయించారు. పిల్లలు పిల్లిమొగ్గల ఆటను ఆడేటప్పుడు మొదట నుదురు, పిలక వస్తాయి. బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ పిలక ఉంటుంది. మీరు బ్రాహ్మణులు. ఇంతకుముందు శూద్రులుగా అనగా పాదాలుగా ఉండేవారు. ఇప్పుడు బ్రాహ్మణులుగా, పిలకగా అయ్యారు, మళ్ళీ దేవతలుగా అవుతారు. ముఖమును దేవతలు అని, భుజాలను క్షత్రియులు అని, కడుపును వైశ్యులు అని, పాదాలను శూద్రులు అని వర్ణిస్తారు. శూద్రులు అనగా క్షుద్రబుద్ధి, తుచ్ఛబుద్ధి. ఎవరికైతే తండ్రి గురించి తెలియదో, ఇంకా తండ్రిని గ్లాని చేస్తూ ఉంటారో, వారిని తుచ్ఛబుద్ధి కలవారు అని అంటారు. అందుకే తండ్రి అంటారు, ఎప్పుడెప్పుడైతే భారత్ లో గ్లాని జరుగుతుందో అప్పుడు నేను వస్తాను. భారతవాసులెవరైతే ఉన్నారో, తండ్రి వారితోనే మాట్లాడుతారు. యద యదాహి ధర్మస్య... తండ్రి రావడం కూడా భారత్ లోనే వస్తారు. వారు మరే ఇతర స్థానములోనూ రారు. భారత్ యే అవినాశీ ఖండము. తండ్రి కూడా అవినాశీయే. వారు ఎప్పుడూ జనన-మరణాలలోకి రారు. తండ్రి కూర్చొని అవినాశీ ఆత్మలకే వినిపిస్తారు. ఈ శరీరమైతే వినాశీ. ఇప్పుడు మీరు శరీర భానాన్ని వదిలి స్వయాన్ని ఆత్మగా భావించడం మొదలుపెట్టారు. తండ్రి అర్థం చేయించారు, హోలీనాడు కోకీని (ఒక రకమైన తీపి రొట్టెను) కాలుస్తారు, అప్పుడు కోకీ కాలుతుంది కానీ దానికి చుట్టిన దారం కాలదు. అలాగే ఆత్మ ఎప్పుడూ వినాశనమవ్వదు. దీనిని సూచిస్తూనే ఆ ఉదాహరణ ఉంది. ఆత్మ అవినాశీ అని మనుష్యమాత్రులెవ్వరికీ తెలియదు. వారైతే ఆత్మను నిర్లేపి అని అనేస్తారు. తండ్రి అంటారు - అలా కాదు, ఆత్మయే ఈ శరీరము ద్వారా మంచి లేక చెడు కర్మలను చేస్తుంది. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి ఇంకొక శరీరాన్ని తీసుకుంటుంది మరియు కర్మభోగాన్ని అనుభవిస్తుంది, అంటే ఆ లెక్కాచారాలను తీసుకుని వచ్చింది కదా, అందుకే ఆసురీ ప్రపంచములో మనుష్యులు అపారమైన దుఃఖాన్ని అనుభవిస్తారు, ఆయువు కూడా తక్కువగా ఉంటుంది కానీ

మనుష్యులు ఈ దుఃఖాలను కూడా సుఖాలుగా భావించి కూర్చున్నారు. పిల్లలైన మీరు వారికి - నిర్వికారులుగా అవ్వండి అని ఎంతగా చెప్తూ ఉంటారు, అయినా కానీ విషం లేకుండా మేము ఉండలేము అని అంటారు, ఎందుకంటే శూద్ర సాంప్రదాయం వారు కదా, క్షుద్రబుద్ధి కలవారిగా ఉన్నారు. మీరు పిలక అయిన బ్రాహ్మణులుగా అయ్యారు. పిలక అయితే అన్నింటికన్నా పైన ఉంటుంది. అది దేవతల స్థానము (ముఖము) కన్నా ఉన్నతమైన స్థానములో ఉంది. మీరు ఈ సమయములో దేవతల కన్నా ఉన్నతమైనవారు ఎందుకంటే మీరు తండ్రితో పాటు ఉన్నారు. తండ్రి ఈ సమయములో మిమ్మల్ని చదివిస్తారు. తండ్రి ఒబీడియంట్ సర్వెంట్ గా అయ్యారు కదా. తండ్రి పిల్లలకు ఒబీడియంట్ సర్వెంట్ అవుతారు కదా. తండ్రి పిల్లలకు జన్మనిచ్చి, వారిని సంభాళించి, చదివించి మళ్ళీ పెద్దగా చేసి, ఎప్పుడైతే వృద్ధులుగా అవుతారో అప్పుడు ఆస్తినంతా పిల్లలకు ఇచ్చేసి తాము స్వయం గురువును ఆశ్రయించి ఒక మూలకు వెళ్ళి కూర్చుంటారు. వానప్రస్థులుగా అయిపోతారు. ముక్తిధామములోకి వెళ్ళేందుకు గురువును ఆశ్రయిస్తారు కానీ వారు ముక్తిధామములోకి అయితే వెళ్ళలేరు. కావున మాత, పితలు పిల్లలను సంభాళిస్తారు. ఒకవేళ తల్లి రోగగ్రస్థమైతే, పిల్లలు మలవిసర్జన చేస్తే తండ్రి ఎత్తవలసి ఉంటుంది కదా. కావున తల్లిదండ్రులు పిల్లలకు సేవకులు అయినట్లు కదా. మొత్తం ఆస్తినంతటినీ పిల్లలకు ఇచ్చేస్తారు. అనంతమైన తండ్రి కూడా అంటారు, నేను వచ్చినప్పుడు చిన్న పిల్లల వద్దకు రాను. మీరు పెద్దవారే కదా. కూర్చొని మీకు శిక్షణను ఇస్తారు. మీరు శివబాబా పిల్లలుగా అవుతారు కావున బి.కే.లుగా పిలువబడతారు. అంతకుముందు శూద్రకుమార-కుమారీలుగా ఉండేవారు, వేశ్యాలయములో ఉండేవారు. ఇప్పుడు మీరు వేశ్యాలయ నివాసులు కారు. ఇక్కడ వికారులెవ్వరూ ఉండలేరు. అందుకు అనుమతి లేదు. మీరు బి.కే.లు. ఇవి బి.కే.లు ఉండేందుకు ఉన్న స్థానాలే. కొందరు చాలా మూర్ఖుల వంటి పిల్లలు కూడా ఉన్నారు, వారికి - పతితులను, వికారాలలోకి వెళ్ళేవారిని శూద్రులు అని అంటారని తెలియదు. వారికి ఇక్కడ ఉండేందుకు ఆజ్ఞ లేదు. వారు ఇక్కడకు రాకూడదు. ఇంద్రసభ విషయం కదా. ఇంద్రసభ ఇదే, ఇక్కడ జ్ఞాన వర్షం కురుస్తుంది. ఒక బి.కే., అపవిత్రుడిని తెలియకుండా సభలో కూర్చోబెట్టినట్లుగా, దానితో వారిద్దరికీ రాయిగా అయిపోమని శాపం లభించినట్లుగా చెప్తారు. సత్యాతి-సత్యమైన ఇంద్రసభ ఇదే కదా. ఇదేమీ శూద్రకుమార-కుమారీల సత్సంగము కాదు. దేవతలు పవిత్రమైనవారు, శూద్రులు పతితమైనవారు. పతితులను తండ్రి వచ్చి పావన దేవతలుగా తయారుచేస్తారు. ఇప్పుడు మీరు పతితుల నుండి పావనులుగా అవుతున్నారు. కావున ఇది ఇంద్రసభ. ఒకవేళ ఎవరైనా అడగకుండా వికారులనెవరినైనా తీసుకువస్తే ఎంతో శిక్ష లభిస్తుంది. రాతిబుద్ధి కలవారిగా అయిపోతారు. ఇక్కడ పారసబుద్ధి కలవారిగా అవుతున్నారు కదా. కావున వారిని ఎవరైతే తీసుకువస్తారో వారికి కూడా శాపం లభిస్తుంది, నీవు వికారులను రహస్యంగా ఎందుకు తీసుకువచ్చావు? ఇంద్రుడిని (తండ్రిని) అడగను కూడా అడగలేదు. మరి ఎంత శిక్ష లభిస్తుంది. ఇవి గుప్తమైన విషయాలు. ఇప్పుడు మీరు దేవతలుగా అవుతున్నారు. చాలా కఠినమైన నియమాలు ఉన్నాయి. అవస్థయే పడిపోతుంది. పూర్తిగా రాతిబుద్ధి కలవారిగా అయిపోతారు. ఉన్నదే రాతిబుద్ధి కలవారిగా. పారసబుద్ధి కలవారిగా అయ్యే పురుషార్థమే చేయరు. ఇవి గుప్తమైన విషయాలు, వీటిని పిల్లలైన మీరే అర్థం చేసుకోగలరు. ఇక్కడ బి.కే.లు ఉంటారు, వారిని దేవతలుగా అనగా రాతిబుద్ధి కలవారి నుండి పారసబుద్ధి కలవారిగా తండ్రి తయారుచేస్తున్నారు.

తండ్రి మధురాతి మధురమైన పిల్లలకు అర్థం చేయిస్తున్నారు - ఏ నియమాలనూ ఉల్లంఘించకండి, లేదంటే వారిని ఐదు భూతాలూ పట్టేసుకుంటాయి. కామము, క్రోధము, లోభము, మోహము, అహంకారము - ఈ ఐదు అర్ధకల్పము యొక్క పెద్ద-పెద్ద భూతాలు. మీరు ఇక్కడకు భూతాలను పారద్రోలేందుకు వచ్చారు. ఏ ఆత్మ అయితే శుద్ధముగా, పవిత్రముగా ఉండేదో, అది అపవిత్రముగా, అశుద్ధముగా, దుఃఖితముగా, రోగగ్రస్థముగా అయిపోయింది. ఈ ప్రపంచములో అపారమైన దుఃఖము ఉంది. తండ్రి వచ్చి జ్ఞాన వర్షాన్ని కురిపిస్తారు. పిల్లలైన మీ ద్వారానే కురిపిస్తారు. మీ కొరకు స్వర్గాన్ని రచిస్తారు. మీరే యోగబలముతో దేవతలుగా అవుతారు. తండ్రి స్వయం అలా అవ్వరు. తండ్రి అయితే సేవకుడు. టీచర్ కూడా విద్యార్థుల సేవకుడే అవుతారు. సేవ చేసి చదివిస్తారు. టీచర్ అంటారు - నేను నీకు మోస్ట్ ఒబీడియంట్ సర్వెంట్ ను. ఎవరినైనా బ్యారిస్టర్, ఇంజనీర్ మొదలైనవారిగా తయారుచేస్తున్నారంటే వారు సేవకులు అయినట్లే కదా. అలాగే గురువులు కూడా దారి చూపుతారు. సేవకులుగా అయి ముక్తిధామములోకి తీసుకువెళ్ళే సేవను చేస్తారు. కానీ ఈ రోజుల్లోనైతే గురువులు ఎవరూ తీసుకువెళ్ళలేరు ఎందుకంటే వారు కూడా పతితులుగానే ఉన్నారు. ఒక్క సద్గురువే సదా పవిత్రముగా ఉంటారు. ఇకపోతే గురువులు కూడా అందరూ పతితులుగానే ఉన్నారు. అసలు ఈ ప్రపంచమే అంతా పతితముగా ఉంది. పావన ప్రపంచము అని సత్యయుగాన్ని అంటారు, పతిత ప్రపంచము అని కలియుగాన్ని అంటారు. సత్యయుగాన్నే పూర్తి స్వర్గము అని అంటారు. త్రేతాలో రెండు కళలు తగ్గిపోతాయి. ఈ విషయాలను పిల్లలైన మీరే అర్థం చేసుకుంటారు మరియు ధారణ చేస్తారు.

ప్రపంచములోని మనుష్యులకైతే ఏమీ తెలియదు. మొత్తం ప్రపంచములోని వారంతా స్వర్గములోకి వెళ్తారని కూడా కాదు. ఎవరైతే కల్పపూర్వము ఉండేవారో, ఆ భారతవాసులే మళ్ళీ వస్తారు మరియు సత్య, త్రేతాయుగాలలో దేవతలుగా అవుతారు. వారే మళ్ళీ ద్వాపరము నుండి స్వయాన్ని హిందువులుగా పిలుచుకుంటారు. హిందూ ధర్మములోకి ఈ నాటి వరకూ ఏ ఆత్మలైతే పై నుండి దిగి వస్తున్నారో, వారు కూడా స్వయాన్ని హిందువులుగానే పిలుచుకుంటారు, అంతేకానీ వారు దేవతలుగానూ అవ్వరు, అలాగే స్వర్గములోకీ రారు. వారు ద్వాపరము తర్వాత తమ సమయమనుసారంగా దిగి వస్తారు మరియు స్వయాన్ని హిందువులుగా పిలుచుకుంటారు. మీరే దేవతలుగా అవుతారు, మీకే ఆది నుండి అంతిమం వరకూ పాత్ర ఉంది. డ్రామాలో ఈ పెద్ద యుక్తి ఉంది. చాలామంది బుద్ధిలో కూర్చోదు కావున ఉన్నత పదవిని కూడా పొందలేరు.

ఇది సత్యనారాయణుని కథ. వారైతే అసత్యమైన కథను వినిపిస్తారు, దాని ద్వారా ఎవరూ లక్ష్మిగా లేక నారాయణునిగా అవ్వరు. ఇక్కడ మీరు ప్రాక్టికల్ గా అలా అవుతారు. కలియుగములో అంతా అసత్యమే ఉంది. అసత్యమైన మాయ... అసలు రావణరాజ్యమే అసత్యమైనది. సత్యఖండాన్ని తండ్రి తయారుచేస్తారు. ఇది కూడా బ్రాహ్మణ పిల్లలైన మీకే తెలుసు, అది కూడా నంబరువారు పురుషార్థానుసారముగా తెలుసు, ఎందుకంటే ఇది చదువు. ఎవరైనా చాలా తక్కువగా చదివితే ఫెయిల్ అయిపోతారు. ఈ చదువు అయితే ఒక్క సారే చదవగలరు. ఆ తర్వాత ఇక చదవడమే కష్టమైపోతుంది. ప్రారంభములో ఎవరైతే చదువుకొని శరీరాన్ని వదిలి వెళ్ళారో, వారు అవే సంస్కారాలను తీసుకుని వెళ్ళారు. వారు మళ్ళీ వచ్చి చదువుకుంటూ ఉండవచ్చు. నామ-రూపాలైతే మారిపోతాయి. ఆత్మకే మొత్తం 84 జన్మల పాత్ర లభించింది, ఆత్మయే భిన్న-భిన్న నామ, రూప, దేశ, కాలాలలో పాత్రను అభినయిస్తుంది. ఇంత చిన్నని ఆత్మకు ఎంత పెద్ద శరీరము లభిస్తుంది. ఆత్మ అయితే అందరిలోనూ ఉంటుంది కదా. ఇంత చిన్నని ఆత్మ ఇంత చిన్నని దోమలో కూడా ఉంటుంది. ఇవి చాలా సూక్ష్మమైన అర్థం చేసుకోవలసిన విషయాలు. ఏ పిల్లలైతే వీటిని బాగా అర్థం చేసుకుంటారో వారే మాలలోని మణులుగా అవుతారు. మిగిలినవారు వెళ్ళి పైసకు విలువ చేసే పదవిని పొందుతారు. ఇప్పుడు మీ ఈ పుష్పాలతోట తయారవుతుంది. ఇంతకుముందు మీరు ముళ్ళలా ఉండేవారు. తండ్రి అంటారు, కామ వికారము యొక్క ముల్లు చాలా అశుద్ధమైనది. ఇది ఆదిమధ్యాంతాలూ దుఃఖమునిస్తుంది. దుఃఖానికి మూల కారణమే కామము. కామమును జయించడం ద్వారానే జగత్ జీతులుగా అవుతారు, ఇందులోనే చాలామందికి కష్టమనిపిస్తుంది. ఎంతో కష్టం మీద పవిత్రముగా అవుతారు. ఎవరైతే కల్పపూర్వము అయ్యారో వారే అవుతారు. ఎవరు పురుషార్థము చేసి ఉన్నతోన్నతమైన దేవతలుగా అవుతారు అనేది అర్థం చేసుకోబడుతుంది. నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతారు కదా. కొత్త ప్రపంచములో స్త్రీ-పురుషులిరువురూ పావనంగా ఉండేవారు. ఇప్పుడు పతితులుగా ఉన్నారు. పావనంగా ఉన్నప్పుడు సతోప్రధానముగా ఉండేవారు. ఇప్పుడు తమోప్రధానముగా అయిపోయారు. ఇక్కడ ఇరువురూ పురుషార్థము చేయాలి. ఈ జ్ఞానాన్ని సన్యాసులు ఇవ్వలేరు. ఆ ధర్మమే వేరు, అది నివృత్తి మార్గము యొక్క ధర్మము. ఇక్కడ భగవంతుడు స్త్రీ-పురుషులిరువురినీ చదివిస్తారు. ఇప్పుడు శూద్రుల నుండి బ్రాహ్మణులుగా అయి లక్ష్మీ-నారాయణులుగా అవ్వాలి అని వారు ఇరువురికీ చెప్తారు. అందరూ అయితే అవ్వరు. లక్ష్మీ-నారాయణులది కూడా వంశావళి ఉంటుంది. వారు రాజ్యాన్ని ఎలా తీసుకున్నారు - ఇది ఎవరికీ తెలియదు. సత్యయుగములో వీరి రాజ్యముండేది అని కూడా భావిస్తారు కానీ సత్యయుగానికి లక్షల సంవత్సరాలు చూపించారంటే, అది అజ్ఞానమైనట్లు కదా. తండ్రి అంటారు, ఇది ముళ్ళ అడవి. అది పుష్పాల తోట. ఇక్కడకు రాకముందు మీరు అసురులుగా ఉండేవారు. ఇప్పుడు మీరు అసురుల నుండి దేవతలుగా అవుతున్నారు. అలా ఎవరు తయారుచేస్తారు? అనంతమైన తండ్రి. దేవతల రాజ్యమున్నప్పుడు ఇంకెవరూ లేరు. ఇది కూడా మీరు అర్థం చేసుకుంటారు. ఎవరైతే అర్థం చేసుకోలేరో, వారినే పతితులు అని అంటారు. ఇది బ్రహ్మాకుమార-కుమారీల సభ. ఒకవేళ ఎవరైనా ఆసురీ పనులు చేస్తే వారు స్వయాన్నే శాపితులుగా చేసుకుంటారు, రాతిబుద్ధి కలవారిగా అయిపోతారు. నరుని నుండి నారాయణునిగా అయ్యే స్వర్ణిమబుద్ధి కలవారిగా అయితే అవ్వరు. ప్రూఫ్ దొరుకుతుంది. వారు వెళ్ళి థర్డ్ గ్రేడ్ దాస-దాసీలుగా అవుతారు. ఇప్పుడు కూడా రాజుల వద్ద దాస-దాసీలు ఉన్నారు. కొందరిది ధూళిలో కూరుకుపోతుంది... అన్న గాయనము కూడా ఉంది. అగ్ని బాంబులు కూడా వస్తాయి, అలాగే విషపు బాంబులు కూడా వస్తాయి. మృత్యువైతే తప్పకుండా రావలసిందే. ఎటువంటి వస్తువులను తయారుచేస్తున్నారంటే వాటి వలన మనుష్యులు లేక ఆయుధాల అవసరం ఉండదు. అక్కడ నుండి కూర్చుని-కూర్చునే అటువంటి బాంబులను వదులుతారు, వాటి వాయువు ఎలా వ్యాపిస్తుందంటే, అది వెంటనే అంతం చేసేస్తుంది. ఇన్ని కోట్లాదిమంది మనుష్యుల వినాశనం జరగాలి, ఇదేమైనా తక్కువ విషయమా! సత్యయుగములో ఎంత కొద్దిమంది ఉంటారు. మిగిలినవారంతా శాంతిధామానికి వెళ్ళిపోతారు, అక్కడ ఆత్మలమైన మనం ఉంటాము. సుఖధామములో స్వర్గము

ఉంటుంది, దుఃఖధామములో ఈ నరకము ఉంది. ఈ చక్రము తిరుగుతూ ఉంటుంది. పతితులుగా అయిపోవడం వలన దుఃఖధామముగా అయిపోతుంది, మళ్ళీ తండ్రి సుఖధామములోకి తీసుకువెళ్తారు. పరమపిత పరమాత్మ ఇప్పుడు సర్వుల సద్గతిని చేస్తున్నారు కావున సంతోషము ఉండాలి కదా. మనుష్యులు భయపడతారు, మృత్యువు ద్వారానే గతి, సద్గతి జరగనున్నదని అర్థం చేసుకోరు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పుష్పాల తోటలోకి వెళ్ళేందుకు లోపల కామ, క్రోధాల ముళ్ళు ఏవైతే ఉన్నాయో, వాటిని తొలగించివేయాలి. శాపము లభించేలా ఎటువంటి కర్మలు చేయకూడదు.

2. సత్యఖండానికి యజమానులుగా అయ్యేందుకు సత్యనారాయణుని సత్యమైన కథను వినాలి మరియు వినిపించాలి. ఈ అసత్య ఖండము నుండి దూరమవ్వాలి.

వరదానము:- లైట్ ఆధారముతో జ్ఞాన-యోగాల శక్తులను ప్రయోగించే ప్రయోగశాలీ ఆత్మా భవ

ఏ విధంగా ప్రకృతి యొక్క లైట్ సైన్స్ కు చెందిన అనేక రకాల ప్రయోగాలను ప్రాక్టికల్ లో చేసి చూపిస్తుందో, అలా మీరు అవినాశీ పరమాత్మ లైట్, ఆత్మిక లైట్ మరియు దానితో పాటు ప్రాక్టికల్ స్థితి యొక్క లైట్ ద్వారా జ్ఞాన-యోగాల శక్తులను ప్రయోగించండి. ఒకవేళ స్థితి మరియు స్వరూపము డబల్ లైట్ గా ఉన్నట్లయితే ప్రయోగము యొక్క సఫలత చాలా సహజమవుతుంది. ఎప్పుడైతే ప్రతి ఒక్కరూ స్వయం పట్ల ప్రయోగములో నిమగ్నమైపోతారో, అప్పుడు ప్రయోగశాలీ ఆత్మల యొక్క శక్తిశాలి సంగఠన తయారవుతుంది.

స్లోగన్:- విఘ్నాల అంశాన్ని మరియు వంశాన్ని సమాప్తము చేసేవారే విఘ్న-వినాశకులు.